## సిఎంఆర్‌లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన ఎఫ్‌సిఐ అధికారులతో సమీక్షా సమావేశంను నిర్వహించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఎఫ్‌సిఐ వారు అమలు చేస్తున్న ఫేయిర్ అవరేజ్ క్వాలిటీ నిబంధనలు, సిఎంఆర్ స్వీకరణ విధానం, నమూనాల పరిశీలన ప్రమాణాలు, తిరస్కరణకు సంబంధించిన కారణాలు పలు అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. ఎఫ్‌సిఐ అధికారుల వద్ద ఎఫ్ఎక్యూ నిబంధనలకు సంబంధించిన వివరణలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు సమర్పిస్తున్న సిఎంఆర్‌లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎఫ్‌సిఐకి పెట్టవలసిన సిఎంఆర్ గడువు తేదీ లోపు పూర్తి చేయాలని రైస్‌మిల్లర్స్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాలు, ఎఫ్‌సిఐ అధికారులు పాల్గొన్నారు.



ఎఫ్‌సిఐ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## మత్స్యకారులకు మోటర్‌సైకిళ్లు, ఐస్‌బాక్స్‌లు సబ్సిడీపై పంపిణీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లాలోని మత్స్యకారులకు మోటర్‌సైకిల్ విత్ ఐస్‌బాక్స్‌లను సబ్సిడీపై పంపిణీ చేయనున్నాట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు 13 మోటర్‌సైకిల్ విత్ ఐస్‌బాక్స్‌ల యూనిట్లు ఉన్నట్లు, వీటిలో జనరల్‌కు 7, ఉండగా 40శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. యూనిట్ విలువ 75వేలు అని, ప్రభుత్వ సహాయం సబ్సిడీ రూ.30వేలు అని, లబ్ధిదారుని వాటా రూ.45వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మహిళలకు 2 యూనిట్స్ ఉన్నట్లు సబ్సిడీ 60శాతం ఉన్నట్లు యూనిట్ విలువ రూ.75వేలు అని, దీనిలో రూ.45వేలు సబ్సిడీ ఉన్నట్లు, లబ్ధిదారులు రూ.30వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్సీలకు 3యూనిట్లు ఉన్నట్లు సబ్సిడీ 60శాతం ఉంటుందని, యూనిట్ విలువ 75వేలు అని, 45వేలు సబ్సిడీ ఉంటుందని, 30వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్టీలకు 1 యూనిట్ ఉన్నట్లు 60శాతం సబ్సిడీ ఉందని, 75వేలు యూనిట్ విలువ అని దీనిలో 45వేలు సబ్సిడీ ఉన్నట్లు, 30వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో మూడో కన్ను



### నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం- పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

**ఎగ్జామ్ సెంటర్ చుట్టూ సిసి కెమెరాలు - ప్రశ్నపత్రాల లీకేజీకి తావులేకుండా పటిష్ట చర్యలు**

**రంగారెడ్డి జిల్లాలో 200 పరీక్షా కేంద్రాలు - హాజరుకానున్న1.54 లక్షల మంది విద్యార్థులు**

**రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** జిల్లాలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి వెంక్యానాయక్ తెలిపారు. ప్రశ్నపత్రాల లీకేజీ, చూచి రాతలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. బుధవారం నుంచి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 200 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటిలో 18 ప్రభుత్వ, ఒక ఎయిడెడ్, 22 సెక్టార్, 159 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి అన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు ప్రథమ సంవత్సరంలో 84,301 మంది, ద్వితీయ సంవత్సరంలో 70,171 మంది విద్యార్థులు హాజరుకానున్నాట్లు తెలిపారు. ప్రశ్న పత్రాల భద్రత కోసం జిల్లాలో 31 స్టోరేజీ సెంటర్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. 45 నిమిషాల ముందే కేంద్రాలకు చేరాలి అన్నారు. ఉదయం ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 45 నిమిషాల ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

**జిరాక్స్ కేంద్రాలు తాత్కాలికంగా బంద్**

పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జిరాక్స్ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయిస్తామని తెలిపారు. ప్రశ్నపత్రాల తరలింపు, జవాబు పత్రాల భద్రత మొత్తం పోలీసుల పర్యవేక్షణలోనే జరుగుతుందని వెల్లడించారు. ప్రతి కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించనున్నాయి. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు పకడ్బందీగా జరుగుతాయని చెప్పారు.

**విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి..**

విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోందన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు, స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉంటారని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేశామని, జవాబు పత్రాలను పోస్టల్ శాఖ రిసీవ్ చేసుకుంటుందని అధికారులు తెలిపారు.



## మేడ్చల్ జిల్లాలో హైపవర్ కమిటీ

### 151 కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం అవుతున్నందున పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బంధీగ ఏర్పాట్లు చేసినట్లు, హైపవర్ కమిటిని ఏర్పాటు చేసి బందోబస్తుతో పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మనుచౌదరి, అదే విధంగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ ఆగర్వాల్ కూడ పాల్గొన్నారు. అయితే ఇంటర్, టెన్త్ పరీక్షల ఏర్పాట్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్‌ను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటకర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆధిత్య, పాఠశాల విద్యాశాఖ డైరక్టర్ నవీన్ నికోలస్‌లతో కలిసి జిల్లాల కలెక్టర్లతో, ఎస్పిలతో నిర్వహించారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదవతరగతి పరీక్షలు ప్రారంభం కానుననట్లు దీనికి సంబంధించి ఏలాంటి అవతకవకలు జరుగకుండ పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని వారిని సిఎస్ ఆదేశించారు. ఈ సారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తరువాత కూడ పరీక్షా కేంద్రాలకు అనుమతినిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వాహణకు జిల్లాలో 151పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక లక్ష 35వేల మంది వరకు ఇంటర్ విద్యార్థులు (అభ్యర్థులు) ఉండి పరీక్షలకు హాజరు కావటం జరుగుతుందన్నారు. 25వ తేదీన ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నందున అన్ని పకడ్బంధీగ ఏర్పాట్లు చేశామన్నారు. హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి కేంద్రాల్లో పరీక్షల నిర్వాహణకు పూర్తి ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మౌళిక వసతులు, సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, వైద్య సదుపాయం, శానిటేషన్ ఏర్పాటు చేయటంతో పాటు పరీక్షలకు సమయానుకూలంగ అదనపు బస్సులను కేటాయించటం జరిగిందన్నారు. పదవతరగతి పరీక్షలకు సంబంధించి ఉన్నతాధికారుల సూచనల మేరకు ఏర్పాట్లు పూర్తి చేస్తామని కలెక్టర్ మనుచౌదరి వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్‌తో పాటు సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ ఆగర్వాల్ కూడ మేడ్చల్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. దీనిలో మేడ్చల్ జిల్లా సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి

### విద్యార్థుల సౌకర్యాలకు మున్సిపాల్టీ సహకారం

**ఆమనగల్లు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆమనగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని మంగళవారం స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్యానాయక్ తనిఖీ పరీక్షల ఏర్పాట్లపై ఆరా తీశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. వాష్ రూములు, తాగునీరు వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. అవసరమైతే మున్సిపాలిటీ సేవలు కూడా వినియోగించుకోవాలని కోరారు. స్థానిక కౌన్సిలర్ మోక్తాల వెంకటయ్య, కమిషనర్ శంకర్ నాయక్, సిఐ జానకిరామ్ రెడ్డి, నాయకులు కృష్ణ నాయక్, పూసల సత్యం, అలీమ్, కుమార్ గౌడ్, ఫరీద్, నాజర్, తాళ్ల రవి, గుద్దేటి శివ పాల్గొన్నారు.



ఆమనగల్లులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

## శిక్షణ నుంచి అధ్యయనానికి..

### క్షేత్రస్థాయి పర్యటనకు డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా

**మోమిన్‌పేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు గ్రామ వార్డు స్థాయి ప్రజల అభిప్రాయాలను సేకరించి తదుపరి నివేదికను ప్రభుత్వానికి సమర్పించి తదుపరి పార్టీ బలోపేతానికి తీసుకురావాల్సిన అవసరం కొరకు జిల్లా పార్టీ అధ్యక్షులు పర్యవేక్షించడం వారి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామంలో వివిధ జిల్లాల డిసిసి అధ్యక్షులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ వికారాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న డిసిసి 10 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా వెల్‌చాల్ గ్రామ పంచాయతీ మిగతా 2లో



ఉపాధి కూలీలలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు



అండర్‌పాస్ స్థలం పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ఈటల

## పక్కాగా అండర్‌పాస్ పనులు

### ఎంపి ఈటల ఆదేశం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ బైపాస్‌రహదారిపై మైసమ్మగుట్టవద్ద చేపట్టిన అండర్‌పాస్ వంతెన ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా నిర్మాణం చేయాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ ఎన్‌హెచ్ఎఐ అధికారులకు సూచించారు. మైసమ్మగుట్టకాలనీ రోడ్డుకు దూరంగా మిగతా 2లో

## ఎట్టకేలకు వదిలారు

### బదిలీ చేసినా కుర్చీ వదలని బూరుగుల ప్రభుత్వాస్పత్రి వైద్యుడు

### వదల బొమ్మాళి 'వార్త'కు స్పందించిన ఉన్నతాధికారులు

### బలవంతంగా ఉద్వాసన

**షాద్‌నగర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం బూర్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రాఘవేందర్ ఎట్టకేలకు బదిలీ అయ్యారు. మూడు వారాల క్రితమే రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని బదిలీ ఉత్తర్వులు పంపగా, రిలీవ్ కాకుండా రాఘవేందర్ నిర్లక్ష్యం చేశారు. ఈ వ్యవహారంపై వార్త దినపత్రికలో వదల బొమ్మాలి అంటూ డాక్టర్ రాఘవేందర్ వ్యవహారంపై కథనం ప్రచురితమైంది. దీంతో జిల్లా ఉన్నతాధికారులు స్పందించగా... రఘువేందర్ ఇక్కడి నుంచి కదలక తప్పలేదు. జిల్లాలోని ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన రిపోర్ట్ చేశారు. ఫరూక్ నగర్ మండలం బూర్గుల నుంచి డాక్టర్ రఘురాం బూర్గుల స్థానంలో బాధ్యతలు తీసుకున్నారు.



బాధ్యతలు తీసుకున్న డాక్టర్ రఘురాం



## అభివృద్ధి చేసి ఆగమైనం..

## మా బాకీ తీర్చండి

### పంచాయతీ రాజ్ కార్యాలయం ముందు మాజీ సర్పంచుల ఆందోళన

**మొయినాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** పభుత్వాన్ని నమ్ముకొని తమ గ్రామాలను అప్పులు తెచ్చి మరి అభివృద్ధి చేసినం తమ పదవులు అయిపోయిన ప్రభుత్వం మాత్రం తమకు రావలసిన బిల్లులను ఇంతవరకు ఇవ్వక పోవడంతో మేము రోడ్డున పడ్డామని వెంటనే తమకు రావలసిన డబ్బులను ప్రభుత్వం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘ జేఏసీ చైర్మన్ యాదయ్య గౌడ్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్‌లో గల పంచాయతీరాజ్ కార్యాలయం ముందు మాజీ సర్పంచులు అంతా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మిగతా 2లో

## కట్టుకున్న వాడే కాలయముడయ్యాడు

### భార్యను గొడ్డలితో నరికి చంపిన వైనం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామంలో మంగళవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. కట్టుకున్న భార్యనే కడతేర్చాడో కిరాతక భర్త. గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేసి ప్రాణాలు తీశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల కథనం మేరకు..నోముల గ్రామానికి చెందిన మాదరమోని బాబురావు, అమృత (45) దంపతులు. వీరి మధ్య గత కొంతకాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం ఇద్దరి మధ్య మరోసారి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన భర్త బాబురావు, ఇంట్లో ఉన్న గొడ్డలిని తీసుకుని భార్య అమృతపై దాడికి తెగబడ్డాడు. మెడ, తల భాగంలో తీవ్రంగా నరకడంతో అమృత అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మంచాల పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మంచాల పోలీసులు తెలిపారు.



నిందితుడు బాబురావు, ఫొటోలో మృతురాలు అమృత (ఫైల్)

## లీకు వీరులు



### టెన్త్ కాపీయింగ్‌కు అజ్ఞాతవాసుల వ్యూహం?

**పరీక్ష ఆరంభానికి అరగంట ముందు పేపర్ లీక్ చేయించాలని ప్రయత్నాలు**

**పరీక్షా కేంద్రాల్లో అధికారులను మచ్చిక చేసుకునేందుకు ప్లాన్**

**పేపర్ లీక్ చేసి జిరాక్స్ సెంటర్లకు తరలించే అవకాశాలు**

**ఏటా దర్జాగా లీకేజీ తతంగం**

**ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలతో కొంతమంది అధికారులు కుమ్మక్కు**

**మార్చి 14 నుంచి టెన్త్ పరీక్షలు**

**అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం**

**పరీక్ష విధానం మార్చాలని మేధావుల సూచన**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిసింది. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13వరకు టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల అయింది. జిల్లాలో 69 సెంటర్లలో 13,579 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పగడ్బంధీగా పరీక్షల నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్, డీఈవో రేణుకాదేవి అధికారులను ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందు రోజే విద్యార్థులు తమ సెంటర్లను చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు నిబంధనల ప్రకారం పరీక్ష సమయానికి గంట ముందుగానే సెంటర్‌కు రావాలని స్పష్టం చేశారు. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

మూడేండ్ల క్రితం తాండూరులో పేపర్ లీకైనప్పటి నుంచి టెన్త్ ఫలితాలపై ఫోకస్ పెట్టలేదు. పగడ్బందీగా నిర్వహించడం వల్ల ఫలితాలు 50 శాతానికే పరిమితమైనాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన స్కూళ్లలోనూ అనూహ్యంగా ఉత్తీర్ణత శాతం పడిపోయింది. పేపర్ లీకేజీ నిలిచిపోవడంతో ఉత్తీర్ణత శాతం పడిపోయిందనే విషయం తేట తెల్లమవుతున్నది. టెన్త్ ప్రశ్నాపత్రం లీక్ అయిన సంఘటన తాండూరు సహా రాష్ట్రంలోని పలుచోట్ల వెలుగు చూసింది. చాలాకాలంగా లీకేజీ తతంగం దర్జాగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. కొంతమంది అధికారులు, ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలతో కుమ్మక్కై పేపర్ లీకేజీ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉత్తమ ఫలితాలు ఆధారంగా ప్రైవేట్ స్కూళ్ల బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఉత్తమ ఫలితాలు సాధించిన స్కూళ్ల వైపే తల్లిదండ్రులు ఆసక్తి చూపెడుతుంటారు. చుక్కలు చూపించే ఫీజులు నిర్ణయించినా తమ పిల్లల్ని అక్కడే జాయిన్ చేస్తున్నారు. లీకేజీ తతంగంపై చాలా సెంటర్లలో జరుగుతున్నా ఉన్నతస్థాయి విచారణ చేపట్టడం లేదు. ఏనాడూ పూర్తిస్థాయి విచారణ మిగతా 2లో

## పట్టా భూముల సమస్య పరిష్కరించాలి

**మర్పల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ధరణిలో అధికారుల తప్పిదాలు రైతులకు శాపంగా మారుతోంది. పట్టా భూమిని అసైండ్ భూములుగా నమోదు చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం భాధిత రైతులు మర్పల్లి తహాశీల్దార్ పురుషోత్తంకు వినతి పత్రం అందిచారు. త్వరలో పరిష్కారిస్తానని తహాశీల్దార్ హామీ ఇచ్చారు.

## రోడ్డుపై ఆక్రమణలు తొలగింపు

**రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్లను తొలగిస్తున్న అధికారులు**

**మేడ్చల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి జోన్ పరిధిలోని రోడ్డు ఆక్రమణలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. రోడ్డుపై రాకపోకలకు అడ్డుగా దుకాణాల సముదాయాల వద్ద రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్లను, ఇతర నిర్మాణాలను అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని ఈ సందర్భంగా సర్కిల్ కమిషనర్ సుదాంషు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి సుకన్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి జోన్ పరిధిలోని మైసమ్మగూడ గ్రామంలో అక్రమంగా వెలుస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలను తొలగించాలని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో ఐదంతస్తుల నిర్మాణాలు చేపట్టి జీహెచ్ఎంపీ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. రోడ్లు ఇరుకుగా ఉండటంతో పార్కింగ్‌కు ఇబ్బందిగా ఉందని, డ్రైనేజ్ వాటర్‌ను రోడ్డుపై వదులుతున్నారని, ప్రైవేట్ హాస్టళ్లలోని భోజన ప్లేట్లను, ఇతర



చెత్తను రోడ్డుపై వేయడంతో మురికి కాలువలు మూసుకుపోయి దుర్గంధగా మారుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని గ్రామస్తులు మాదవరెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, సత్య తదితరులు కోరారు.

## జేఈఈ మెయిన్స్‌లో హనీ తేజరెడ్డి ప్రతిభ

**కేశంపేట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన బీస హని తేజ రెడ్డిని అభినందించిన సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి గ్రామస్తులు యువకులు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం లోనే అతి కష్టమైన పరీక్ష లో జే ఈ ఈ మెయిన్స్ ఒకటని జనవరి 24 వ తేదీన నిర్వహించిన జె ఈ ఈ పరీక్ష ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి . విడుదలైన ఫలితాలలో కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన గ్రామ సర్పంచ్ బీస కవిత కరుణాకర్ రెడ్డి కుమారుడు బీస హని తేజ రెడ్డి 99.63 శాతం మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరచిన హనితేజ రెడ్డి ని తల్లిదండ్రులు, గ్రామస్తులు అబినందించినారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన యువకుడు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయిలో ఉండి పుట్టి పెరిగిన గ్రామనికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గ్రామస్తులు అన్నారు.



జే ఈ ఈ మెయిన్స్‌లో సత్తా చాటిన బీసా హనీ తేజ రెడ్డి

## లీకు వీరులు

(మొదటి పేజీ తరువాయి)

జరిపిన దాఖలాలు కనిపించలేదు. ఏళ్లతరబడి తిష్టవేసిన విద్యాశాఖ అధికారుల కనుసన్నలలో ప్రైవేట్ యాజమాన్యాలు నడుచుకుంటున్నాయి. ప్రతియేటా పలు యాజమాన్యాలు రూ.లక్షల్లో వసూలు చేసి అధికారులకు కప్పం కడుతున్నట్లు ఆరోపణలు కూడా వస్తున్నాయి. ప్రైవేట్ స్కూళ్లలో వసతులు, సౌకర్యాలు లేకున్నా, ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

మూడేండ్ల తర్వాత ప్రభుత్వం పదో తరగతి ఫలితాలపై మళ్లీ ఫోకస్ పెట్టింది. దాంతో ఒక్కసారిగా ప్రైవేటు యాజమాన్యాల హల్‌చల్ మొదలైంది. రహస్య సమావేశాలు నిర్వహించడం మొదలు పెట్టాయి. గతంలో మాదిరిగా పరీక్ష ఆరంభానికి అరగంట ముందు పేపర్ లీక్ చేయించాలని వ్యూహం పన్నుతున్నట్లు తెలిసింది. పరీక్షా కేంద్రాల్లో ఉండే అధికారులను మచ్చిక చేసుకుని పేపర్ లీక్ చేసి జీరాక్స్ సెంటర్లకు తరలించే అవకాశాలు ఉన్నాయి. అక్కడి నుంచి కాపీయింగ్‌కు మార్గం సుగమం అవుతుంది. కొన్ని ప్రభుత్వ స్కూళ్ల టీచర్లు కూడా తమ సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు రావాలని కాపీయింగ్‌కు పురమాయిస్తున్నట్లు తెలిసింది. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నది. మండల స్థాయి అధికారులు మొదలుకుని పరీక్షా కేంద్రం అధికారి, ఇన్విజిలేటర్ల కదలికపై నిఘా పెట్టాలని మేధావి వర్గాలు అంటున్నాయి. ప్రభుత్వ స్కూళ్లలో పనిచేసే సబ్జెక్టు టీచర్లను కూడా కట్టడి చేయాలి. పోటీ పరీక్షల మాదిరిగా ప్రశ్నాపత్రాలను మార్పు చేస్తే కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు. అదంతా పెద్ద ప్రాసెస్ అవుతుందని, అధికారులను కట్టడి చేయడమే ఉత్తమమని మరో అభిప్రాయం వ్యక్తమవుతోంది. పరీక్ష నడిచే సమయంలో ఆబ్జెక్టివ్ టైపు సమాధానాలు చెప్పే ఇన్విజిలేటర్లు కూడా ప్రత్యక్షమవుతున్నట్లు తెలుస్తున్నది. అంతేకాకుండా పరీక్షలు బాగా రాసే విద్యార్థుల ఆన్సర్ షీట్‌ను తీసుకుని మరో విద్యార్థికి ఇస్తున్న సంఘటనలు సెంటర్లలో వెలుగు చూస్తున్నాయి. లోపభూయిష్టంగా మారిన టెన్త్ పరీక్షా విధానంపై ఉన్నతాధికారులు పగడ్బందీ చర్యలు చేపడితే కొంతవరకైనా మార్పులు వస్తాయని అంటున్నారు.

## ఈటలకు రామలింగేశ్వర స్వామి కళ్యాణ ఆహ్వానం

**మేడ్చల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని దాక్షాయిని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి రావాలని కోరుతూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆలయ ధర్మకర్త రాధాకృష్ణ ఆహ్వాన పత్రిక అందజేశారు. నేడు సాయంత్రం నిర్వహించే కళ్యాణ ఉత్సవంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్, మాజీ ఎంపీటీసీ బాలమల్లేష్, నాయకులు మైసరి రాజు, దాత్రిక లక్ష్మణ్, వంశీ విజయ్, వెంకటేష్, మోనార్క్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. రామలింగేశ్వర సామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపుతులను ఆలయ ధర్మకర్త రాధాకృష్ణ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు విష్ణుచారి, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల వేళ.. రోడ్డు మరమ్మతులకు శ్రీకారం

**మాడ్గుల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించనున్న లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అప్పారెడ్డిపల్లి గ్రామం నుంచి నాగిళ్ళ రోడ్ వరకు గుంతలమయంగా ఉన్న రహదారిని మరమ్మతు చేయడంతో పాటు, రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి మట్టి పోయించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇవ్వడంతో మంగళవారం పనులు ప్రారంభమయ్యాయి. దేవాలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ కాస సత్యనారాయణ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, భక్తులు మరియు గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతులకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



మరమ్మతు పనులను ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి

లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తూ, గ్రామస్తులంతా ఐక్యంగా పాల్గొని పండుగను విజయవంతం చేయాలని గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డిలు కోరారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉడుతల రజిత యాదయ్య గౌడ్, వార్డు సభ్యులు తోట వెంకటయ్య యాదవ్, నాగిళ్ళ మహబూబ్, కాసోజు విష్ణువర్ధనా చారి, పల్లిటి రమేష్, ముక్కరి శివలిల శ్రీశైలం, కురిమిద్య సునిత ముత్యాలు, బద్రీ, గ్రామ సెక్రటరీ వినోద్, మాజీ సర్పంచ్ పల్లెటి జంగమ్మ యాదయ్య, మాజీ వార్డు సభ్యులు కాస జంగయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లె ప్రగతిలో సర్పంచుల పాత్ర కీలకం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ముచ్చింతల్ గ్రామ పరిధిలో ఉన్న స్వర్ణ భారత్ ట్రస్టులో నిర్వహిస్తున్న నూతనంగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల్లో అభివృద్ధి, సహృద్భావ వాతావరం సాధించడం లో సర్పంచుల పాత్ర కీలకం అని అన్నారు. ఎల్ల వేళల ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామస్తులకు సేవ చేస్తే మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డివిజనల్ పంచాయతీ అధికారి సాధన, మండల పంచాయతీ అధికారులు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దృశ్యం

## గ్రామాల అభివృద్ధిలో వార్డ్ సభ్యుల పాత్ర కీలకం

**నందిగామ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడానికి వార్డు సభ్యులు ముఖ్య పాత్ర పోషించాలని ఇన్చార్జి ఎంపీడీవో అరుంధతి, ఎంపీఓ చక్రధర్ గౌడ్ లు అన్నారు. నందిగామ మండలం కేంద్రం లోని రైతు వేదిక భవనంలో మంగళవారం మండలంలో 19 గ్రామపంచాయతీలో ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోనీ అన్ని అంశాలను నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామస్థాయిలో ఉండే వివిధ ప్రభుత్వ శాఖల వ్యవస్థపై పూర్తి అవగాహన అవసరం అన్నారు. తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, విద్య, ఆరోగ్యం, తదితర ప్రధాన విషయాలలో బాధ్యత బాధ్యత వహించే అధికారుల, సిబ్బంది గురించి తెలుసుకొని గ్రామ ప్రగతిలో బాగ భాగస్వామ్యం కావాలన్నారు. నందిగామ మండలంలోని 19 గ్రామపంచాయతీలో మొత్తం 86 మంది వార్డు సభ్యులు ఎన్నిక కాగ 76 మంది హాజరైనట్లు వారు తెలిపారు. ఈ నెల 23 వ తేదీ నుంచి 27 తేదీ వరకు 5 రోజుల పాటు వారికి శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఏపీఎం కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి, ఏటీఎం భగవంతు, టిఓటి లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీఓ చక్రధర్ గౌడ్

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**కేశంపేట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** నేడు మొదలుకానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అత్యంత ప్రశాంతంగా పారదర్శక నిర్వహించాలని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంతో పాటు కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను విద్యాశాఖ, పోలీస్, రెవిన్యూ అధికారులు సమీక్షి స్తారని అన్నారు, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలు అన్ని గా ఉంటుందని మాల్ ప్రాక్టీస్కు తాగు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, బాత్రూంలు, వెంటిలేషన్ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టూ 100 మీటర్ల వరకు 140 ఫోర్ సెక్షన్ అమల్లో ఉంటుందని సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పరీక్ష సమయంలో మూసివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సదానందం గౌడ్, ధ్రువ కుమార్, రాణి, శిరీష, నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీనివాస్, సెట్టింగ్ స్క్వాడ్ పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ నుంచి అధ్యయనానికి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో ఉదయం 7 గంటలకు స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలతో ఒక్కొకరితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అలాగే అప్పటి కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా సామాన్య ప్రజల జీవన ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరు గార్చి అనంతరం ఈ పథకం పేరు మార్చి గుత్తేదారులకు అప్పగించి యంత్రాల ద్వారా పని కొనసాగించి సామాన్య ప్రజల జీవన ఉపాధి అవకాశాలను కోల్పోయే విధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, పల్లె దవాఖానలు సందర్శించి అవసరమైన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మహిళా సమాఖ్యా పొదుపు సంఘాల పని తీరు, గ్రామంలోని ప్రతి వార్డులలో పర్యటించి రైతులు వారి వారి కుటుంబాల జీవనోపాదుల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు అంజన్ కుమార్, నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, విశాకపట్నం జిల్లా డిసిసి అధ్యక్షులు ఏ.వీ వర్మరాజు, నెల్లూరు పట్టణ అధ్యక్షులు షేక్ ఇమ్రాన్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎన్కేపల్లి సర్పంచ్ కోస్గి సురేందర్, దేవరంపల్లి సర్పంచ్ అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, ఉపాధిహామి కూలీలు, మండల స్థాయి అధికారులు ఏపీఓ శంకర్ గౌడ్, సిబ్బంది, పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖలు, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి ఆగమైనం

(మొదటి పేజీ తరువాయి)

ఐదు సంవత్సరాలుగా తమ గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రభుత్వాలను నమ్ముకొని గ్రామాల్లో సిసి రోడ్లకు అండర్ డ్రైనేజీలకు హరితహారాలకు వైకుంఠ స్థలాలకు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

అవి తప్పకుండా ప్రభుత్వం ఇస్తుందని నమ్మకంతో అప్పులు చేసి మరి గ్రామాల్లో పనులు పూర్తి చేసి గ్రామాలను అభివృద్ధి చేశామన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ సర్పంచుల పదవులు అయిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్న తమకు రావలసిన బాకీలు మాత్రం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు అప్పుల బాధ తాళలేక కొందరు సర్పంచులు అప్పట్లో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయాన్ని గమనించి రావాల్సిన నిధులను వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు అనంతరం పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య ను కలిసి వినతి పత్రం అందజేశారు

## అన్యాక్రాంతమవుతున్న పార్కులను కాపాడండి

**చైర్‌పర్సన్‌కు ప్రజాసంఘాల వినతి**

**పెద్దేముల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఇటీవల నూతనంగా ఎన్నికైన తాండూరు పట్టణ మునిసిపల్ చైర్‌పర్సన్ నీరజా బాల్‌రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్దుల్ రజాక్‌ను మంగళవారం ప్రజాసంఘాలు, సిఐటియు, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి, ఎంఆర్‌పిఎస్, కురువ సంఘం, ఎస్‌సి, ఎస్‌టి, బీసి, మైనార్టీ హక్కుల పోరాట సమితి, వ్యవసాయ, కార్మిక సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రతి వార్డులో తాగునీరు, విద్యుత్ దీపాలు, డ్రైనేజి, సమస్యలు పరిష్కంచాలని, మునిసిపల్ పార్కులు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని కాపాడాలని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పట్టణ పరిశుభ్రత కోసం పనిచేస్తున్న మునిసిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. జనాభాకు అనుగుణంగా మునిసిపల్ కార్మికులకు పనిభారాన్ని తగ్గించి కొత్తవారిని తీసుకోవాలని, చనిపోయిన కార్మికుల కుటుంబంలో కొత్తవారిని తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూరు నియోజకవర్గం ఇంచార్జ్ యండి. సాధిక్, ఎస్‌సి, ఎస్‌టి,బీసి, మైనార్టీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కే.చంద్రయ్య, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప, యంఆర్‌పిఎస్ పట్టణ అధ్యక్షులు బలరాం, సిఎచ్ రవికుమార్, నాయకులు యండి మగ్దుం, యండి సమీద్దిన్, జైపాల్, నరేష్, శ్రీకాంత్, వై.రాములు, రఘుపతి, ప్రకాష్, తానేష్, ఎం,ఎల్లప్ప, రాజు, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.



## ల్యాండ్ ఐడి నంబర్ ఉంటేనే ప్రభుత్వ పథకాలు

**ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

**మోయినాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మోయినాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు పొందడానికి తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చేవెళ్ల ఏ డి ఏ బిజీ సుదీర్ బాబు మండల వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొయినాబాద్ మండలంలో మొత్తం రైతుల సంఖ్య 20,327 కాగా, ఈ రోజు వరకు 6,642 మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇంకా 13,685 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏడీఏ బి.జె. సురేష్ బాబు పాల్గొని రైతులను ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, అందరూ నమోదు చేసుకోవాలని ప్రోత్సహించారు. అలాగే ఎరువుల బుకింగ్ యాప్ వినియోగం ఎంతో ముఖ్యమని, యూరియా దుర్వినియోగాన్ని నివారించేందుకు రైతులు తప్పనిసరిగా యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ సునీల్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూరిజిస్ట్రేషన్ చేయించుకునే సమయంలో రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ వెంట తీసుకురావాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మీ సేవా కేంద్రాలు, సీఎస్సీ సెంటర్లు వ్యవసాయ విస్తరణ అధికారుల సహకారంతో కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన రైతులకు 12 అంకెల యూనిక్ ల్యాండ్ ఐడీ నంబర్ అందజేయబడుతుందని, ఆ నంబర్ ఉన్నవారికే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి మరమ్మతులు

**కొత్తూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త :** కొత్తూరు మునిపల్ కేంద్రంలో ఎన్ హెచ్ 44 వై జంక్షన్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి చెయ్యి విరిగిపోయి వారాలు గడుస్తున్న పట్టించుకునే నాధుడు లేకుండా కరువైపోయారు దీంతో సహృదయంతో మంగళవారం కొత్తూరు మున్సిపల్ కి చెందిన యువ నాయకుడు తిమ్మాపురం నాగేష్ తన సొంత నిధులతో తెలంగాణ తల్లి చెయ్యి విరిగిన విగ్రహాన్ని మరమ్మతులు చేయించాడు. ఇలాంటి మంచి పనిచేసిన నాగేష్ ను స్థానికులు ప్రశంసలతో కృతజ్ఞతలు తెలిపారు. గత 20 రోజుల క్రితం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని వై జంక్షన్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం చేయి విరిగిపోయింది. రాష్ట్ర చిహ్నంగా వెలుగొందే విగ్రహం ఇలా దెబ్బతిన్నా, గత మూడు వారాలుగా అటుగా వెళ్తున్న ఏ ఒక్క అధికారి గానీ, ప్రజాప్రతినిధి గానీ దీనిపై స్పందించకపోవడం గమనార్హం. ప్రతి ఏడాది జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున మాత్రం విగ్రహానికి రంగులు అద్ది, పూలమాలలు వేసి హడావుడి చేసే నాయకులు, మిగిలిన రోజుల్లో విగ్రహం పరిస్థితిని గాలికొదిలేశారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు ఎవరైనా స్పందించి మరమ్మతులు చేస్తారని 20 రోజులుగా వేచి చూసిన స్థానిక యువతకు నిరాశే ఎదురైంది. చివరకు మన తల్లి విగ్రహాన్ని మనమే బాగు చేసుకుందాం అనే సంకల్పంతో కొత్తూరు మున్సిపాలిటీ యువత తిమ్మాపురం నాగేష్ మరియు యువకులు ఏకమయ్యారు. అధికారుల కోసం ఎదురుచూడకుండా, తిమ్మాపురం నాగేష్ తన సొంత ఖర్చులతో విరిగిన తెలంగాణ తల్లి చేయిని పునర్నిర్మించి, మరమ్మతులు పూర్తి చేశారు. మరమ్మతులు పూర్తయిన అనంతరం విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాగేష్ మాట్లాడుతూ, అధికారుల ఉదాసీనతకు పరాకాష్టగా కొత్తూరు మున్సిపాలిటీలో ఓ ఘటన వెలుగుచూసింది. తెలంగాణ అస్తిత్వానికి నిలువుటద్దం, మన ఆరాధ్య దైవం తెలంగాణ తల్లి విగ్రహం పట్ల మన నాయకులు, అధికారులు ప్రదర్శిస్తున్న నిరక్ష్యంపై స్థానిక యువత సహాయంతో ముందుకు రావడం జరిగింది. ఇట్టి వ్యవహారంపై స్థానిక యువత ఆగ్రహం వ్యక్తం చేస్తూ, స్వయంగా రంగంలోకి దిగడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి రామ్ యాదవ్, సందీప్ లింగాయత్, బండి సాయి యాదవ్, మంగళి అశోక్, విశాల్ శ్రీవాత్సవ్, బైండ్ల శివ, శరత్ యాదవ్, రాహుల్, మరియు తదితర యువకులు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి విగ్రహానికి మరమ్మతులు చేయిస్తున్న యువ నేత నాగేష్

## పక్కాగా అండర్ బైపాస్ పనులు

(మొదటి పేజీ తరువాయి)

పనులు చేస్తున్నారని ప్రజలకు సౌకర్యంగా ఉండేలా అండర్‌పాస్ నిర్మాణం చేయాలని కాలనీ వాసులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి సమస్యను తెలియజేయడంతో ఆయన సాయంత్రం బైపాస్‌రహదారికి వచ్చారు. జాతీయరహదారిపై అండర్‌పాస్ నిర్మిస్తున్న స్థలాన్ని ఎంపీ ఈటల ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంట్రాక్ట్ సిబ్బందితో కలిసి పరిశీలించి డిజైన్ నమునా వివరాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా మైసమ్మగుట్టకాలనీ వాసులు పెద్దసంఖ్యలో వచ్చి ఎంపీకి రోడ్డు ప్రమాదాలపై తెలిపారు. రహదారి దాటే ప్రయత్నంలో ఇప్పటికి ఎంతోమంది కాలనీ వాసులు వాహనాలు ఢీకొని ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అండర్‌పాస్ నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. స్థానిక ప్రజల అవసరాలు, సౌకర్యం, భద్రతను దృష్టిలో పెట్టుకొని అండర్‌పాస్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఏఐ సీనియర్ టెక్నికల్ లింగయ్య, ఇంజనీర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, మాజీ కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

## మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన

**తలకొండపల్లి ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని దేవిని పడకల్ గ్రామంలో మంగళవారం నాడు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ కాగుల అనిత మల్లేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరితగతిన భవనం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు స్వామి గౌడ్, మాధవి, మంజుల శీను పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**తలకొండపల్లి ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ముకురాల జంగయ్య(60), మంగళవారం మృతి చెందాడు. స్థానిక నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యంనింపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి, లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డిలు మృతుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రేణు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్ శివ తదితరులున్నారు.

## బోరుబావిని బాగు చేయిస్తున్న గ్రామ సర్పంచ్ బందయ్య

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

**షాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మన్మరి గ్రామ సర్పంచ్ లాలాపేట బందయ్య తెలిపారు. షాబాద్ మండల పరిధిలోని మన్మరి గ్రామంలో మంగళవారం పాత బోరుబావులను బాగు చేయించి గ్రామస్తులకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టారు. గ్రామంలోని సమస్యలన్నీ విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు. దర్గా దగ్గర పాత బోరను క్లీనింగ్ చేయించి కాలనీవాసుల నీటి కష్టాలను తొలగించినట్లు తెలిపారు. గ్రామంలోని నీటి సమస్య ఉన్న కాలనీలకు ట్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, సెక్రటరీ శివకుమార్ గౌడ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వార్డులో పర్యటిస్తున్న కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న



వేణుగోపాల్

## వార్డు అభివృద్దే లక్ష్యం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపల్ 28వ వార్డు అభివృద్దే లక్ష్యమని 28వ వార్డు కౌన్సిలర్ చేగూరి లక్ష్మీ ప్రసన్న వేణుగోపాల్ అన్నారు. వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని అన్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వార్డు అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రమేష్, శ్రీశైలం గౌడ్ ( లడ్డు ), కోటిలింగం గౌడ్, గొంగల రవి కుమార్, అభిలాష్, రాహుల్, శ్రీకాంత్, శ్రీచరణ్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**కౌన్సిలర్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దంపతులు**

## మున్సిపల్ చైర్మన్ దంపతులకు సన్మానం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ దంపతులకు వివాహ వార్షికోత్సవము సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులను కలిసిన మున్సిపల్ చైర్మన్ అగ్గ నూర్ బ్సస్వజగదేవి దంపతులు. అన్నవేరం వివాహ వార్షికోత్సవం సందర్భంగా శాలువా కప్పి శుభా కాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అనురాధ దంపతులు. అనంతరం ఒకరినొకరు ఆప్యాయంగా సన్మానించుకున్నారు.



## బాల్య వివాహ విముక్తి కోసం అవగాహన రథం

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్‌యాదవ్ మంగళవారం పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాల్యవివాహ విముక్తి కోసం చేపట్టిన అవగాహన ప్రచార రథాన్ని మంగళవారం యూసుఫ్‌గూడలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నవీన్‌యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. ఈ దురాచారాన్ని నిర్మూలించడంలో సమాజం అంతా కలిసి ముందుకు రావాల న్నారు. చట్టాల అమలుతోపాటు ప్రజల్లో అవగాహన పెరగాలని అన్నారు.



బాల్యవివాహ విముక్తిరథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నవీన్‌యాదవ్.


పంట నామోదుపై అవగాహన కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు రైతులు

## పంట నమోదుపై అవగాహన

**యాచారం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త..**
యాచారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలో గ రైతులఅందరూ ఈ యాసంగి 202526 లో పంటలు వేసిన రైతులు భూములలోనీ ప్రతి రైతు పంటల వివరాలను సర్వే నంబర్ ప్రకారం మీ పంట నమోదు చేసుకోవాలిని అన్నారు. ఓ ప్రకటన తెలుపుతూ.. యాసంగి లో ప్రతి రెవెన్యూ గ్రామం నకు ఒక వాలంటీర్ ను ఎన్నిక చేయడం జరిగిందని ఎన్నికైన వాలంటీర్ తమ రెవెన్యూ గ్రామం లో ప్రతి సర్వే నెంబర్ లో ఏ పంట వేశారో మీ పొలం కు వచ్చి పంట నమోదు చెయ్యడం జరుగుతుందని అని అన్నారు. రైతులందరూ వాలంటీర్ లకు సహకరించి తమ వేసిన పంటను నమోదు చేసుకొనగలరని సూచించిన చేశారు. ఎవరైతే రైతు విశిష్ట ఐడి కోసం నమోదు చేసుకోలేని వారు తప్పని సరిగా రైతు రిజిస్ట్రేషన్ మీ ఏఈఓ ద్వారా గానీ, లేదా మీ సమీప మీసేవ సెంటర్ లో గానీ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతు ఐడి పొందగలరని కోరారు. సలహాల కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా తెలుసుకొన గలరనీ అన్నారు. శ్రీ. సంతోష్ కుమార్, 6305920174, యాచారం క్లస్టర్ (యాచారం, మొగుళ్లవంపు, నందివనపర్తి, మల్కీజ్గూడ, అయ్యవారిగూడ, తక్కలపల్లీ, తక్కల్లపల్లి తండ),శ్రీ. శ్వేత, 6305920176, గున్గల్ క్లస్టర్(గుంగల్, గడ్డమల్లయ్యగూడ, చౌదరిపల్లి, మోందిగౌరెల్లి , తులేకుర్దు) శ్రీ. రమేష్, 6305920175, మేడిపల్లి క్లస్టర్ (మేడిపల్లి, నక్కర్త, కొత్తపల్లి, ననక్నగర్, తటిపర్తి, కుర్మిద్ద) గి. సుజాత, 6305920177, మాల్ క్లస్టర్(మాల్, నల్లవెల్లి, చింతపట్ల, మంతంగౌడ్, మంతంగౌరెల్లి తమ్మాలోనిగూడ) సంప్రదించగలరనీ కోరారు.


మాల్‌కు చేరుకున్న బౌద్ధ సాధువులు, గణేష్ తదితరులు

## బుద్ధ పాదయాత్రికులకు ఘన స్వాగతం

**యాచారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
యాచారం మండల కేంద్రంలోని భూపతి గ్రాండ్స్ వద్ద బుద్ధ పాదయాత్రలకు మండల వాసులు బౌద్దిస్టులు ఘనంగా పూలమాలలు వేసి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. సమావేశం ఏర్పాటు చేసి అక్కడ ప్రసంగం వినిపించారు. అనంతరం యాచారంలోని డి ఎస్ ఆర్ గార్డెన్లో బస చేసి ఉదయం తమ్మలోనిగూడ గోరటి గణేష్ వారికి ఘన స్వాగతం పలికారు. మన “ బుద్ధ భగవానుని పవిత్ర ఆస్థికలతో బౌద్ధ భిక్షువుల దమ్మ శాంతి పాద యాత్ర. కర్ణాటక గుల్బర్గా సిద్ధార్థ విహార నుండి తెలంగాణ బుద్ధవనం నాగార్జునసాగర్ వరకు 450 కిలోమీటర్ళ్ళ యాత్ర ఫిబ్రవరి 2 నుంచి మొదలయ్యిందనీ తెలిపారు. మార్చి 2 వరకు యాత్ర పూర్తవుతుందనీ యాత్రలో భాగంగా మాల్ కు చేరుకుంది వారికి ఘన స్వాగతం పలికారు .కృష్ణవేణి స్కూల్ యాజమాన్యం విద్యార్థులు ,ప్రజలు, బహుజనులు, అంబేద్కర్ అభిమానులు, గోరటి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన బిక్షువుల పాదయాత్రలో బుద్దిస్ట్ సొసైటీ ఇండియా తెలంగాణ అధ్యక్షులు పరందాములు , సర్పంచ్ దెంది రాంరెడ్డి , డా వెంకటేశ్వర్లు, నర్సింగ్ రావు, సునీల్, టి శ్రీనుజి. జనార్దన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## 42 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత

**కొడంగల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**
అక్రమంగా విక్రయిస్తున్న 42 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే..కొడంగల్ పట్టణ ంలోని అంబేద్కర్ అక్రమంగా విక్రయిస్తున్న 42 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ ఏ. పరమేష్, టాస్క్ ఫోర్స్ డీటీ గణపతి పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు వారు దాడులు నిర్వహించి అక్రమంగా విక్రయిస్తున్న రేషన్ బియ్యా న్ని పట్టుకొని రేషన్ బియ్యాన్ని విక్రయిస్తున్న పకీరప్పపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డిఎస్పీ పరమేష్ తెలిపారు. రేషన్ బియ్యాన్ని స్వాదీనం చేసుకొని షాపును సీజ్ చేసినట్లు వారు తెలిపారు.


అక్రమంగా విక్రయిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు

# కొనసాగుతున్న బాలాలయ ప్రతిష్టాపనోత్సవం


బాలాలయ ప్రతిష్టాన మహోత్సవంలో హోమంలో పాల్గొన్న టిటిడి అర్చకులు

ఆలయంలో వాస్తు హోమం,యాగశాల శుద్ధి పూజలు

**కొడంగల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**
కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బాలాలయ ప్రతిష్టాపన మహోత్సవాలు వైఖానస ఆగమ ప్రకారం వైభవంగా కొనసాగుతున్నాయి. 4 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉదయం వేళల్లో ఆలయ మర్యాదలతో ప్రధానచార్యులు, అర్చకులు ఆలయస్వాగతం నిర్వహించారు. అనంతరం యాగశాలలో పుణ్యహవచనం, వాస్తు హోమం, యాగశాల శుద్ధి, అకల్మష హోమం తదితర పూజా కార్యక్రమాలు టిటిడి అర్చక బృంధం అధ్వర్యంలో శ్రీవైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. అనంతరం స్వామివారికి అష్టదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు.
వేదమంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల నడుమ సాగి చివరికి మహా మంగళహారతి, అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు. అనంతరం సాయంత్రం వేళల్లో యాగశాలలో పుణ్యాహవచనము, ఆగ్ని ప్రతిష్ట, కళాపకర్షణ, బాలాలయ చిత్రపటాలకు శుద్ధి కార్యక్రమాలు అర్చకులు శ్రీవైఖానస ఆగమ ప్రకారం నిర్వహించారు. నూతన ఆలయం నిర్మాణం పూర్తయ్యే వరకు భక్తులకు ఉత్స వమూర్తి దర్శనం మాత్రమే అందుబాటులో ఉంటుందని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలి

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
మూడుచింతలపల్లి మున్సిపల్ నూతన చైర్మన్ జామ్ రవి మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను మర్యాద పూర్వకంగా ఎంపి నివాసంకు వెళ్లి కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఆయనతో పాటు బిఆర్ఎస్, బిజెపికి చెందిన కౌన్సిలర్లు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు కలిశారు. మంగళవారం మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవితో పాటు బిఆర్ఎస్ కౌన్సిలర్లు, బిజెపి కౌన్సిలర్, బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఎంపి ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగ కలిశారు. మున్సిపల్‌కు గెలుపొందిన చైర్మన్‌కు, కౌన్సిలర్లకు ఎంపి శుభాకాంక్షలు తెలియజేశారు. మూడుచింతలపల్లి మున్సిపల్ అభివృద్దికి నూతన ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని, తన పూర్తి సహకారం ఉంటుందని ఎంపి ఈటల రాజేందర్ సూచించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని, ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ వైస్‌చైర్మన్ ఆర్. మధుకర్‌రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ ఎంపిపి బి. చంద్రశేఖర్‌యాదవ్, మేడ్చల్ ఎఎంసి మాజీ వైస్‌చైర్మన్ ఎం. శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ డి. మల్లిఖార్జున్‌ముదిరాజ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వి. మురళీగౌడ్, పలువురు బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను నివాసంలో మర్యాదపూర్వకంగా వెళ్లిన కలిసిన మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్,బిజెపి నాయకుల

# సిఎం కప్ హ్యాండ్‌బాల్ పోటీలో రంగారెడ్డిజట్టు విజయం



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

## -కల్పన, జ్యోతిలకు బంగారు పతకాలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** సిఎం కప్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో రంగారెడ్డి జిల్లా జట్టు విజయం సాధించి రూ. లక్ష నగదు బహుమతి అందు కున్నది. హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో ఈనెల 20 నుంచి 23 వరకు సీఎం కప్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి.
రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టోర్నమెంట్‌లో రంగారెడ్డి జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా లక్ష రుపాయల నగదు బహుమతిని అందజేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ అంకుశాపూర్ సమీపంలోని మహేంద్రాహిల్స్ తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ హ్యాండ్‌బాల్ అకాడమీ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన క్రీడాకారులు కల్పన, జ్యోతిలు అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాలను సాధించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులు కృషి, పట్టుదల, కోచ్‌ల సమర్థమైన మార్గదర్శకత్వంతో ఈవిజయం సాధ్యమైందన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కవిత విజేతలకు పతకాలు, దృవపత్రాలను అందజేశారు.

## కీసరగుట్టలో నాలుగు రోజుల పాటు
# మహా అన్నప్రసాద వితరణ

**కీసర, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
కీసరగుట్టలో ఇటీవల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగ నాలుగు రోజుల పాటు అన్నప్రసాద వితరణ చేసిన కీసర మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్‌ను రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్న ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. మంగళవారం కీసరగుట్టలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. మహాశివరాత్రిని పురస్కరించుకుని కీసర మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కీసరగుట్ట శైవ క్షేత్రంపై నాలుగు రోజుల పాటు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు
. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్న మహేందర్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు.
ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కర్ర వెంకటేశ్వర్లు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి నర్సింగ్‌రావు, కీసర మండల కోశాధికారి మల్యాల రమేశ్, ఉపాధ్యక్షులు తోట నరేశ్, తదితరులు పాల్గొన్నారు.


కీసరగుట్టలో నాలుగు రోజుల పాటు మహా అన్నప్రసాద వితరణ చేసిన అధ్యక్షులు చిందం మహేందర్‌ను ఘనంగా సన్మానం చేసిన రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు,పాల్గొన్న నాయకుల దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్‌గౌతమ్

## కూలీల సంఖ్య పెంచాలి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త):** అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చరణ్‌గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లెడుచౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంటు, టెక్నికల్ అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో గల ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన లక్షాలను చేధించాలని ఆయన పెర్కొన్నారు. ప్రతి గ్రామంలో పనులను గుర్తించి కూలీలకు పనులు కల్పించే భాద్యత టెక్నికల్ అసిస్టెంట్లపై ఉందని ఆయన అన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, ఎపిఓ నర్సింగరావు, టెక్నికల్ అసిస్టెంట్లు వినోద్‌కుమార్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ డాక్యుమెంట్లతో భూమిని అమ్మినందుకు
# నలుగురు నిందితులు అరెస్టు




**కొందుర్గు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి చెందిన భూమిని అక్రమంగా డాక్యుమెంట్లు సృష్టించి ఇతరులకు అమ్మి మోసం చేసినందుకుగాను నిందితులైన బోయ శంకర్, బోయ రామచంద్రయ్య, కుమ్మరబండ నర్సింలు, బోరిగా యాదయ్య, మల్కనీ నవీన్ కుమార్ లను మంగళవారం అరెస్టు చేసి షాద్నగర్ కోర్టులో హాజరు పరిచినట్లు స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ తెలిపారు. ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులైన బాచరాజు రామారావు, బాచరాజు శ్రీనివాసరావు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామాల్లో ఆదర్శ పాలన అందించాలి

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త:** కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాల్లో ప్రజలకు ఆదర్శ పాలన అందించాలని ఎంపిబిఓ ఉషశ్రీ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కొడంగల్, దుద్యాల్ మండలాల సర్పంచ్‌లకు శిక్షణ నిర్వహించారు. రెండు బ్యాచ్‌లుగా ఈ నెల 24 నుంచి 28 వరకు సర్పంచ్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణను సర్పంచ్‌లు సద్వినియోగం చేసుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. పంచాయతీ పాలనపై వచ్చిన మార్పులపై సర్పంచ్‌లు అవగాహన కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ధర్మతాండ గ్రామ పంచాయితీలోగల నంద్యాతాండాకు చెందిన దేవి సోమవారం సాయంత్రం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం తాండాకు చేరుకుని దేవి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగె దహన సంస్కరణల నిమ్మిత్తం ఐదువేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మతాండా సర్పంచ్ చందు నాయక్, ఉప సర్పంచ్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట నరసింహ రెడ్డి, కిసాన్ సెల్ ఉప అధ్యక్షులు ఎల్లేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు వెంకట్‌రాములు, ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్, గాలిగూడెం మాజీ సర్పంచ్ పాలమూరు యాదయ్య, కాస్లబాద్ మాజీ సర్పంచ్ గోపాల్, కాస్లబాద్ మాజీ ఉపసర్పంచ్ దీమా రాజేష్, మంగ్యా, మల్లేష్, బలవంత్ రెడ్డి, బుమగల్ల శ్రీనివాస్, నర్సింహా, కిషన్, అనిల్, అవినాష్ శంకర్, గోబ్ర్యా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో కుంభాభిషేక మహోత్సవాలు



**చిక్కడపల్లి ఫిబ్రవరి 24 ( ప్రభాతవార్త ) :** భక్తి భావం పరవ ళ్ళు తొక్కేలా, వేద మంత్రాల ఘోషతో మంగళవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శృంగేరి జగద్గురు మహాసంస్థానము, శ్రీ పంచముఖ ఆంజనేయ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శృంగేరి జగద్గురు శంకరాచార్య భారతీతీర్థ మహాస్వామి, విధుశేఖర భారతీ స్వా మి వారి దివ్య ఆశీస్సులతో మంగళవారం నుండి మూడు రోజుల పాటు జరిగే శివాలయ నవగ్రహ పునఃప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవాలు భక్తుల హృదయాలను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ఆలయ ధర్మాధికారి కళా వి.ఎస్. జనార్ధన మూర్తి పర్యవేక్షణలో వైభవంగా ఆధ్యాత్మిక క్రతువులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. గురుప్రార్థన, గణపతి పూజతో మొదలైన ఈ మహోత్స వంలో అఖండ దీప స్థాపన, నవగ్రహ హోమాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. 25న ఉదయం విశేష హోమములు, కలశ ప్రతిష్ఠలు అదేరోజు సాయంత్రం యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహి స్తారు. ముగింపు రోజు 26న ఉదయం ప్రాణ ప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయి. అనంతరం నిర్ణ యించిన సుముహూర్తంలో ప్రధాన ఘట్టమైన కుంభాభిషేక ము, కలశాభిషేకము నిర్వహించనున్నారు. ఈ మహోత్సవా నికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సినీ అవకాశాల పేరుతో అసభ్య ప్రవర్తన

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**
సినిమాల్లో అవకాశం కోసం స్కిన్ టెస్ట్ పేరుతో అసభ్యంగా ప్రవర్తించిన ఒకరిపై ఫిల్మ్‌నగర్ ఠాణాలో కేసు నమోదైంది. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ ప్రాంతా నికి చెందిన ఒక యువతి సినిమా అవకాశాల కోసం నగరానికి వచ్చారు. ఆమె స్నేహితురాల ద్వారా జీఎం రవి అనే వ్యక్తి యువతికి పరిచయమయ్యాడు. సినిమాల్లో అవకాశం కల్పిస్తా నని చెప్పి అతను మాదాపూర్‌లోని కార్యాలయానికి పిలిపించి ఆడిషన్ నిర్వహించాడు. అనంతరం లుక్ టెస్ట్-స్కిన్ టెస్ట్ కోసం ఫిల్మ్‌నగర్‌లోని కార్యాలయానికి వచ్చిన యువతితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమెతోపాటు ఆమె స్నేహితురాలి తోనూ ఇలానే అసభ్యంగా ప్రవర్తించాడు. బాధిత మహిళ ఫిల్మ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంగతో పోలీసులు జీఎం రవిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**ముషీరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన దోమ లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లికి చెందిన రాజా (40) ఫంక్షన్లకు డెకరేషన్ చేస్తూ ఉండేవాడు. ఈనెల 19వ తేదీ రాణిగంజ్‌లో ఒక ఫంక్షన్‌కు డెకరేషన్ పూర్తి చేసు కుని, సుమంత్(22) అనే వ్యక్తితో కలసి ద్విచక్రవాహనంపై ట్యాంక్‌బండ్ పైనుంచి నాంపల్లికి వెళ్తూ ఉన్నాడు ఈ క్రమం లో వెనక నుంచి వచ్చిన కారు ద్విచక్రవాహనంను ఢీకొనటం తో రాజా, సుమంత్‌లు కిందపడిపోయి, గాయాల పాలయ్యారు.

# జర్నలిస్టులకు కూడా క్యాష్‌లెస్ హెల్త్‌కార్డులు ఇవ్వాలి

## : అల్లం నారాయణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు అమలు చేయాలని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో జర్నలిస్టులు పోరాడి సాధించుకు న్న హెల్త్ కార్డును, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం టీయూ డబ్ల్యూ జే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం హాయంలో జర్నలిస్టులకు ఇచ్చిన క్యాష్ లెస్ హెల్త్ కార్డు వల్ల జర్నలిస్టులకు కోట్లాది రూపాయల వైద్య సహాయం అందిందని ఆయన గుర్తు చేశారు. అదే కార్డు ఇప్పటి వరకు నిమ్స్ వంటి హాస్పిటల్స్ లో చెల్లుతుందని అన్నారు. నిన్న కేబినెట్ మీటింగ్ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకట నలో ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు స్కీమ్ లో జర్న లిస్టుల విషయం లేక పోవడం అత్యంత బాధాకరం అని అన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారం లోకి వస్తే జర్నలిస్టులకు గత ప్రభుత్వం కంటే మెరుగైన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిపోయినా జర్నలిస్టులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు. కొత్తగా ఏమీ ఇవ్వకపో గా, ఉన్న అక్రెడిటేషన్ కార్డులలో కోత విధించడం, ఉన్న హె ల్త్ కార్డును కూడా తీసివేయడం అత్యంత శోచనీయం అని అన్నారు. అసలు మీ దృష్టిలో జర్నలిస్టులు ఉన్నట్టా...? లేన ట్టా....? అని అల్లం నారాయణ ఈ ప్రభుత్వాన్ని నిలదీశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో మారుతీసాగర్, ఎ. రమణ కుమార్, పి. యోగనంద్, యార నవీన్ కుమార్, బాపు రావు, కడకంచి వెంకటేష్, లాయక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అల్లం నారాయణ, మారుతీసాగర్, యోగానంద్, బాబూరావు తదితరులు

# సమస్యల పరిష్కారమే ధ్యేయం


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**
నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవా రం బన్సీలాల్ పేట డివిజన్ లో పర్యటించి రూ.68 లక్షల రూపాయల వ్యయంతో 3 ప్రాంతాలలో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ముందుగా ఆల్ఫతా హోట ల్ వద్ద 20.50 లక్షల రూపాయల వ్యయంతో, న్యూ బోయి గూడలోని టింబర్ డిపో లైన్ లో 31 లక్షల వ్యయంతో, కల్లు కాంపౌండ్ వద్ద 16.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజలతో మాట్లాడి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో నిర్మిస్తున్న రోడ్డు పనులు నాణ్యతగా, సక్రమంగా జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని స్థానిక ప్రజలకు చెప్పారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో మెయిన్ రోడ్, ఇంటర్నల్ రోడ్లు అనే తేడా లేకుండా అన్ని రహదారులను అభివృద్ధి చేస్తూ వస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జలమండలి అధికారి వినోద్, జీహెచ్ఎంసీ ఏఈ చంద్రశేఖర్, పద్మారావు నగర్ బిఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, ప్రేమ్, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు వెంకట్, గజ్జెల శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్, అబ్బాస్, రంజిత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

**మైనార్టీ నేతకు పరామర్శ...**
బన్సీలాల్ పేటకు చెందిన మైనార్టీ నాయకుడు ఫహీంను మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం పరామర్శించారు. ఫహీం భార్య ఇటీవ ల ఆకస్మిక మృతి చెందగా, ఈరోజు బన్సీలాల్ పేట దీ క్లాస్ లోని వారి నివాసానికి వెళ్ళి ఫహీం, ఇతర కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మె ల్యే వెంట మాజీ కార్పొరేటర్ కుర్మ హేమలత, పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**సర్పంచులతోఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి అర్బన్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల అభివృద్ధి, గ్రామస్థాయి పరిపాలనను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన ఐదు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమం రెండవ రోజున ముఖ్య అతిథిగా హాజరైన వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గ్రామపంచాయతీలు ప్రజలకు అత్యంత సమీప పరిపాలనా వ్యవస్థలుగా పనిచేస్తాయని, గ్రామస్థాయిలో తీసుకునే నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తాయని తెలిపారు. ప్రతి సర్పంచ్ గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో, జిల్లా పంచాయతీ అధికారి వి. సురేష్ మోహన్ పర్యవేక్షణలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ చట్టాలు, నిధుల వినియోగం, ఆడిట్ విధానాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య రంగాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 10 మంది టీఓటీలతో పాటు సంబంధిత అధికారులు, కొత్తూర్, నందిగామ, ఫరూక్‌నగర్, కొందుర్గ్, జిల్లేడు చౌదరిగూడ, కేశంపేట మండలాలకు చెందిన మొత్తం 154 మంది సర్పంచులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

**పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజితవెంకటేష్**



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న చైర్ పర్సన్ రజితవెంకటేష్

**పరిగి, ఫిబ్రవరి24, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి మున్సిపల్ పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకటేష్ తెలిపారు. మంగళవారం పరిగి పురపాలకంలోని పలువార్డులలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ రజితవెంకటేష్ పర్యటించారు. పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థ, వీధి లైట్లు, రోడ్ల తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పారిశుద్యం,చెత్తసేకరణపై కార్మికులకు పలు సూచనలు ఇచ్చారు. సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించాలని, కాలనీల్లో చెత్త పేరుకు పోకుండా రోజూ శుభ్రంచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.పలుకాలనీల్లో తాగునీటి సరఫరా, డ్రైనేజీ,రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పరిగి పట్టణ ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, పరిగి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పేదవారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**



ఉపాధిహామి పనులు పరిశీలిస్తున్న మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే

**పరిగి/పూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు అండగా ఉంటుందని , పేదవారి ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర టిపిసిసి అద్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.. మంగళవారం పూడూరు మండలం మీర్జాపూర్ గ్రామంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తో కలిసి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు.. ఫింఛన్ల వ్యవస్థను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రారంభించిందని,అలాగే పేదవాడికి రోజు వారి పనిని కల్పించేందుకు వందరోజుల పని ఉండాలని,అందుకే ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

# నిందితులను అరెస్ట్ చేయకుంటే ఆందోళన ఉధృతం



ర్యాలీ నిర్వహిస్తున్న అంబేద్కర్ సంఘాల నాయకులు.

## 'అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై రోడెక్కిన ప్రజా సంఘాలు, మోమిన్‌పేట్‌లో భారీ ర్యాలీ, మానవహారం

**మోమిన్‌పేట్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్‌పేట్ మండల పరిధిలోని అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడిచేసి ధ్వంసం చేసిన ఘటన విదితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్‌చౌరస్తాలో మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెలమల్లేశం, జై భీం యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞానకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరినర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగంపైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవంలేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఏకమై వారిజీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమసమాజం వల్లే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశానిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసినవారు ఎంతటివారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈవిషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్ మరియు మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న అంబేద్కర్, బహుజన సంఘాల నాయకులు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**-- జాతీయ ఉపాధి హామీ కింద రూ.6.12కోట్లు మంజూరు**

**తాండూరు, జనవరి 24, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు రూ. 6.12కోట్లు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. గత 2025 -26 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.14.20కోట్లు నిధులు విడుదల కావడంతో గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.6.12కోట్లు మంజూరు కావడంతో పలు గ్రామాల సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే, గత ఆర్థిక సంవత్సరంలో విడుదలైన జాతీయ ఉపాధిహామీ నిధులు కొంతవరకు దుర్వినియోగం అయినట్లు విమర్శలు వచ్చాయి. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో కొందరు నేతలు పలుకుబడిని ఉపయోగించుకొని నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపించాయి. గత ఏడాది జాతీయ ఉపాధి హామి పథకం కింద మంజూరైన నిధులను గ్రామ అభివృద్ధికి కాకుండా ఓ నాయకుడు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ తాండూరు పట్టణ శివారు ప్రాంతంలోని తన ఫాంహౌజ్‌కు సిసి రోడ్డు వేయించుకోవం పెద్ద దుమారాన్ని రేపింది. జాతీయ ఉపాధి హామీ కింద మంజూరైన రూ.40లక్షల నిధులతో ఏకంగా తన ఫాంహౌజ్ వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేసుకోవడంతో ప్రతిపక్ష పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పార్టీ నేతలు, అధికారులు మౌనం వహించడం అనుమానాలను రేకెత్తించాయి. ప్రస్తుతం జాతీయ ఉపాధి హామీ కింద మంజూరైన రూ.6.12కోట్లు నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తారా.. లేదా.. నాయకుల స్వంతఅభివృద్ధి పనులకు వినియోగించుకుంటారా.. అంటూ ప్రతిపక్ష పార్టీల నేతలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న నేతలు, అధికారులపై దృష్టి సారించాలని.. అభివృద్ధికే పట్టం కట్టాలంటూ పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.




**పాలకులు మారినా...**

## రైతుల భూసమస్యలు తీరవా

**బిజెపి ఆందోళన**

**కందుకూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పేరుతో తీసుకువచ్చిన రెవెన్యూ రికార్డుల సవరణ కార్య క్రమం ద్వారా రైతులకు రెవెన్యూ సమస్యలు జటిలంగా మారాయని బిజెపి రంగారెడ్డిజిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కందుకూరు మండలంలో బిజెపి ఆధ్వర్యంలో రెవెన్యూ సమస్యల పైన ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా ధరణి కార్యక్రమాన్ని తీసుకువచ్చి రెవెన్యూ రికార్డులను జటిలంగా మార్చిం దని రైతులకు ఇబ్బందులను సృష్టించిందన్నారు. వాటిని సవరించి నూతన విధానాలను తీసుకువస్తామని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక టించి కొత్తగా భూభారతి ద్వారా రెవెన్యూ రికార్డులను సరళతరం చేస్తామని, రైతులకు సమస్యలు లేకుండా చూస్తామని, హామీ ఇచ్చి భూభారతి ద్వారా రికార్డులను అప్డేట్ చేసిన ఆ రికార్డులు అగమ్య గోచరంగా తయారయ్యాయని పట్టా భూములు అసైనిగా అసైనీభూములు పట్టావుగా హెచ్ఎండి ప్లాట్లు చేసిన భూములను సై తం దేవాదాయ భూములుగా కొన్ని సర్వే నెంబర్ల భూములను నిషే ధిత భూముల జాబితాలో రికార్డు చేయడం జరిగిందన్నారు. దాని ద్వారా రైతులు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇది మారాలంటే మళ్ళీ అధికారులు చేతివాటం ప్రదర్శించవలసి ఉంటుం దని ఇలా సమస్యలతో రైతులు తమ భూములను తమవిగా లేకుండా ఆందోళన చెందుతున్నారని బిజెపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రెవెన్యూ అధికారులు సత్వరం చొరవచూపి భూముల సమస్యలు రికార్డు పరంగా లేకుండా చూడాలని అధి కారులకు విజ్ఞప్తి చ. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయమై కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి స్పందిస్తూ 1954 రికార్డు ప్రకారం పరిశీలన చేయించి రైతులకు సమస్యలు లేకుండా చూస్తామని ఈ సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె కృష్ణగౌడ్ జిట్ట రాజేందర్రెడ్డి సాద మల్లారెడ్డి చిలుక రఘునందన్ బుక్క సత్యనారాయణ రెడ్డి నల్ల బోలు నరసింహారెడ్డి ఇంద్రకంటి రవీందర్ భూమి రెడ్డి కళ్లెం సుధాకర్ రెడ్డి బాలరాజు రాములు రామకృష్ణ శ్రీరాములు సత్యం గౌడ్ పాండు సురేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యుల గ్రామస్థులు

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**యాచారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో అకస్మాత్తుగా మంకేశ్వరం సోమయ్య మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్, ఉపసర్పంచ్ యాట శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్నీ పరమార్శించి మనోధైర్యం కల్పిం చారు. బాధిత కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల రమావత్ గోపాల్, రమావత్ రవీందర్, రమవత్ కిరణ్, సుశీల, అలీ ఖాన్, సీనియర్ తారా సింగ్ నాయక్, హరి సింగ్ నాయక్, భాస్కర్ నాయక్, పెరుమాండ్ల యాదయ్య, ఈర్ల జంగయ్య, కనక యాదయ్య, సోమయ్య, శ్రీశైలం యాదవ్, రాములు కిట్టు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పసికందును చంపిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి

**పరిగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** కుమ్మెరలో పసికందును చంపిన వ్యక్తులను వెంటనే అరెస్టు చెయ్యా లని పరిగి పట్టణంలో ప్రజాసంఘాల ఆద్వర్యంలో నిరసన ఛేపట్టారు. ఎల్.హెచ్.పి.ఎస్... రాష్ట్ర కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో చాకలి కుటుంబానికి చెందిన రెండు నెలల పసికందు పై,అగ్రకులాలకు చెందిన నేతలు పసి కందును కాళ్ళతోతన్ని హత్య చేసిన వారిని అరెస్ట్ చేయాలని, కఠినంగా శిక్షి ంచి పసికందు కుటుంబానికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇంత పెద్దసంఘటన జరిగినా కూడా వివిధ పార్టీల నాయకులు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు.. ముఖ్యమంత్రి వెం టనే స్పందించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకువాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యం. వెంకటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం దోమ మండల అధ్యక్షులు సత్తయ్య, కార్యదర్శి రఘురామ్, గొరబంజారా హక్కుల సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, రాజు నాయక్, హబీబ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు



నిందితులను అరెస్టు చేయాలని నిరసన చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

# క్షేత్రస్థాయిలో డిసిసి అధ్యక్షుల పర్యటన..



గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న డిసిసిలు

## గ్రామాల్లో పథకాల అమలుపై ఆరా

**ధారూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్టులో రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు నిర్వహిస్తున్న 10 రోజుల శిక్షణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం డీసీసీ అధ్యక్షుల బృందం ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్, కెరెల్లీ, దోర్నాల, తరిగోపుల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరు ను వారు స్వయంగా పరిశీలించారు.

ముఖ్యంగా లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, సంక్షేమ ఫలాలు అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ు సందర్శించి అక్కడ అందుతున్న సేవల ు, భోజన వసతుల ు పర్యవేక్షించారు. మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై వారి పనితీరు ను, ఎదుర్కొంటున్న సవాళ్ల ు అడిగి తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు, ఒక్కో పథకం లబ్ధిదారులకు చేరుతున్న తీరుపై ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల ు తెలుసుకోవడంతో పాటు, ప్రభుత్వ పాలనలోని సాధకబాధకాల ు అర్థం చేసుకోవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది.

## ధారూర్ కాంప్లెక్స్ స్థాయిలో ఉత్సాహంగా క్విజ్ పోటీలు..

**ధారూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** విద్యార్థులలో ప్రాథమిక విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు వారిలో దాగి ఉన్న ప్రతిభ ను వెలికితీయడానికి శిక్షణ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ధారూర్ కాంప్లెక్స్ పరిధిలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలు అత్యంత పోటాపోటీగా సాగాయి. ఈ పోటీల్లో ఎంపిపిఎస్ అంపల్లి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, ఎంపీపీఎస్ నాగారం పాఠశాల ద్వితీయ స్థానాన్ని, ఎంపీపీఎస్ ధారూర్ పాఠశాల తృతీయ స్థానాన్ని సాధించాయి.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ,విద్యార్థుల విద్యా స్థాయిని అంచనా వేయడానికి, వారిలో పోటీతత్వాన్ని పెంచడానికి శిక్షణ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు సహకరించారు. శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటర్ తుల్జప్ప, మెంటర్స్ రాజేందర్, మహేశ్వరి ఆధ్వర్యంలో ఈ పోటీలు విజయవంతంగా ముగిశాయి.




క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

# కొడంగల్ బస్టాండ్‌లో దొంగతనం

**కొడంగల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** మూడున్నర తులాల బంగారు నల్లపూసల దండ దొంగతనం అయిన సంఘటన వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని స్థానిక బస్టాండ్‌లో చోటుచేసుకుంది.ఎస్ఐ జి.వి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం తేది 22-02-2026 రోజు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు తాండూరు పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన సూరక.మల్లేశ్వరి భర్త బాలకృష్ణయ్య అనే మహిళ తుంకిమెట్ల నుండి కొడంగల్ బస్టాండ్‌కి వచ్చి తాండూర్‌కి వెళ్లడానికి కొడంగల్ బస్టాండ్‌లో ఉండగా బస్టాండ్‌లో పబ్లిక్ ఎక్కువ ఉండటం వలన దొంగతనాలు జరుగుతాయి అనుకొని తన మెడలో ఉన్నటువంటి మూడున్నర తులాల బంగారు నల్లపూసల దండని మెడలోనుండి తీసి తన పర్సులో పెట్టుకొని,అట్టి పర్సు బ్యాగులో పెట్టుకొని తాండూర్ బస్సు ఎక్కిన తర్వాత టికెట్ తీసుకోవడం కోసం తన ఆధార్ కార్డును బ్యాగ్‌లో చూడగా బ్యాగులో పెట్టిన పర్సు కనిపించలేదని,తన పర్సులోని మూడున్నర తులాల బంగారు నల్లపూసల దండ,700 రూపాయలు దొంగతనం చేశారని పోలీసులకు ఫిర్యాధు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.ఇట్టి ఫిర్యాధు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24,**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఎంఎంసీ ఘట్‌కేసర్ డివిజన్‌లో మంగళవారం మేడ్చల్ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సూచన మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. గృహనిర్మాణశాఖ ఏఈ అమ్మాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్‌లు పాల్గొని లబ్దిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా 40 గజాల నుంచి 100 గజాల వరకు సొంత స్థలం ఉన్న ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేసి 4 దశల్లో ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని వారు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లను ప్రభుత్వం కేటాయిస్తుందని, అర్హులైన పేదలు మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని వారు సూచించారు.

ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎ.రమమాన్, మున్సిపల్ అధ్యక్షులు ఎంఎ.ఫారూఖ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు మోత్కుపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు ఇరిటం శ్రీనివాస్, బొక్క సత్తిరెడ్డి, వాజీద్, సిరాజుద్దిన్, అబ్దుల్‌ఖయ్యూమ్, నర్సింగ్‌రావు, రాజు, శ్రీనివాస్, రాజు, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న పావనియాదవ్, మహేశ్‌గౌడ్, ముత్యాలుయాదవ్ తదితరులు